## క్లుప్తంగా

### నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోవద్దు


అవగాహన కల్పిస్తున్న ఏడీఏ సురేఖ

**కాసిపేట:** రైతులు నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోవద్దని బెల్లంపల్లి ఏడీఏ సురేఖ సూచించారు. మండలంలోని ముత్యంపల్లి రైతువేదికలో మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపుల్లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు రసీదులు తీసుకోవాలన్నారు. అనంతరం వరిపేటలో బాస్మతి రకం సాగు చేస్తున్న పొలాలను సందర్శించారు. ఏవో వందన, ఏఈవో దివ్య, ఉన్నారు.

### కొనసాగిన హాథ్ సే హాథ్ జోడోయాత్ర


ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు

**రామకృష్ణాపూర్:** కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన హాథ్ సే హాథ్ జోడోయాత్ర కార్యక్రమం మంగళవారం పట్టణంలోని అల్లూరినగర్, తారకరామకాలనీలో సాగింది. రాష్ట్రంలో, కేంద్రంలో ప్రభుత్వాలు సాగిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ఎండగడుతూ ఇంటింటా యాత్రను కొనసాగించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు నూకల రమేశ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, పల్లె రాజు, నోముల ఉపేందర్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

**తాండూర్:** మండలంలో మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మంగళవారం ముగిసింది. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. టీజీబీ మేనేజర్ ప్రభుదాస్, యూనియన్ బ్యాంకు ఫీల్డ్ అధికారి సుమేత్, ఎస్‌బీఐ మేనేజర్లు సంయుక్తంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 134 మంది అర్జీదారులు హాజరయ్యారు. మొత్తం 172 మంది దరఖాస్తులు చేసుకోగా వీరిలో 38 మంది గైర్హాజరయ్యారు. రుణాల మంజూరుకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాను త్వరలోనే వెల్లడిస్తామని ఎంపీడీవో ప్రకటించారు.

### హక్కులపై అవగాహన ఉండాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ వాసంతి

**భీమారం:** రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తహసీల్దార్ వాసంతి అన్నారు. మండలంలోని సుంకరిపల్లిలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సతీశ్‌రెడ్డి, ఎస్సీ వసతి గృహం సంక్షేమ అధికారి సాయిలచ్చన్న, ఆర్ఐ జె.అరుణ, స్థానికులు పాల్గొన్నారు.

### వరిలో పీక పురుగు నివారణపై అవగాహన

**కోటపల్లి:** వరిలో సల్ఫైడ్ లోపం, పీక పురుగు నివారణపై మండల కేంద్రంలోని రైతువేదికలో ఏవో మహేందర్ మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని సేంద్రియంపై దృష్టి సారించాలన్నారు. ఏఈవో రాజుకుమార్, వైష్ణవి, అనూష పాల్గొన్నారు.

### గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

**తాండూర్:** మండలంలోని రేచినీ గ్రామంలో మంగళవారం జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. 2100 గొర్రెలు, 382 మేకలకు పశువైద్యాధికారి నర్సింహారావు, ప్రజాప్రతినిధులు నట్టల నివారణ మందు తాగించారు. సర్పంచ్ దుర్గుబాయి, ఉప సర్పంచ్ నరిగే రాజయ్య, ఎంపీటీసీ మొగిలి శంకర్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు దత్తుమూర్తి, షీప్ సొసైటీ అధ్యక్షుడు ముదిగిరి కొమురయ్య, ఎగ్గే కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన

- విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు
- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం


కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీవీ రామన్‌కు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

**మంచిర్యాలఅర్బన్:** జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మంచిర్యాలలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన పలు సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనను సీఐ రాజు ప్రారంభించారు. సైన్స్ ఎక్స్ పోలో 100 మంది విద్యార్థులు 1000 సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఎస్సైలు తైసోద్దీన్, రాజేందర్, సుగణాకర్, ఉదయ్‌కుమార్, హెచ్‌ఎం జోబిన్, ఏవో విలాస్, పీఈటీ రాజేందర్, పీపీటీ కోఆర్డినేటర్ రోజారాణి పాల్గొన్నారు.

- జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులు సీవీరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు యోగేశ్వర్, శ్రీనివాస్, నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస వర్మ, సునితాదేవి, భాగ్యలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.
- నారాయణ పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పోను డీఈవో మధుబాబు ప్రారంభించారు. విద్యార్థులను సైన్స్ ప్రదర్శన తిలకించి పలు ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎం కవిత, ఉపాధ్యాయులు ఉన్నారు.
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పట్వర్ధన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రామకృష్ణ, లెక్చరర్లు ప్రేమల, శ్రీనివాస్, శంకరయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**శాస్త్రీయ ఆలోచనలు పెంచుకోవాలి**

**బెల్లంపల్లి:** శాస్త్రీయ ఆలోచనలు పెంచుకోవడానికి విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని బెల్లంపల్లిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీఓఈ ) కళాశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు సూచించారు. మంగళవారం జాతీయ సైన్స్ డేను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా చిట్టి బుర్రల్లో మెదిలిన ఆలోచనలకు పదునుపెట్టి ప్రయోగాలు చేసి ప్రదర్శించారు. అంతకు ముందు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్‌కుమార్, జేవీపీ దాసం అజిత, సైన్స్ విభాగం అధ్యక్షుడు పి.రాజ్‌కుమార్, సభ్యులు కె.రాజేశ్వర్, రాజేందర్, కౌసర్, స్రవంతి పాల్గొన్నారు.

- బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ రాజారమేశ్.. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. తర్వాత నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల డైరెక్టర్ ఈ.రవిప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**దండేపల్లి:** మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత, కస్తూర్బా, ద్వారక జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చెన్నూర్‌రూరల్:** మండలంలోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, అధ్యాపకులు జగ్‌పాల్, కృష్ణగోపాల్, శ్రీనివాస్, రాములు, సర్వర్ పాషా, పూర్ణచందర్ స్వప్న, సవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

**జన్నారం:** బాదంపల్లి ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ఎంఈవో విజయ్‌కుమార్ ప్రారంభించారు. ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రాజెక్టులు ప్రదర్శించారు. స్లేట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అనేక వస్తువులను తయారు చేసి ప్రదర్శనలో పెట్టారు. వివేకానంద పాఠశాలలో వాటర్ ఫిల్టర్, గాలిమరతో విద్యుత్ తయారీ, ఊపిరితిత్తుల పని విధానం, కూలర్ తయారీ తయారు చేసి ప్రదర్శించారు. కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సైన్స్ ప్రదర్శన ఆకట్టుకుంది. హెచ్‌ఎంలు శ్రీకాంత్‌రెడ్డి, సతీశ్‌గౌడ్, జాడి మురళీ, రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చెన్నూర్:** పట్టణంలోని కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుమలత మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో వ్యాసరచన, క్విజ్, పుస్తక ప్రదర్శన, వ్యక్తిత్వ పోటీలు నిర్వహించామన్నారు. ఓరిగామి, రంగోళి, విజ్ఞాన మేళా, ప్రయోగాలు, చార్ట్‌ల ప్రదర్శన విజ్ఞానంతోపాటు వినోదాన్ని అందించే వివిధ ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీ లక్ష్మి, రజిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**మందమర్రిరూరల్:** పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలోని హైదరాబాద్ కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. సింగరేణి పాఠశాలలో పలు పోటీలు నిర్వహించగా గెలిచిన విద్యార్థులకు ఏరియా జీఎం శ్రీనివాస్ బహుమతులు పంపిణీ చేశారు.


బెల్లంపల్లి: నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ సైదులు


దండేపల్లి: ఉన్నత పాఠశాలలో..


చెన్నూర్: పరిశీలిస్తున్న సుమలత


సైన్స్ ప్రదర్శన తిలకిస్తున్న సీఐ రాజు

## అటెన్షన్ ప్లీజ్.. మట్టిరోడ్డుతో ఇబ్బందులు



**చెన్నూర్‌రూరల్:** మండలంలోని గంగారం గ్రామంలో ప్రధాన రహదారి మట్టిరోడ్డే దిక్కయింది. వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము వస్తుండడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. వర్షాకాలంలో బురదమయంతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే పట్టించుకుని సీసీ రోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - **సంబంధిత అధికారి:** టి.శ్రీనివాస్, ఎంపీడీవో, **సెల్:** 99087 34963

# కలెక్టరేట్ భవన నిర్మాణం పూర్తి చేయాలి


పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

**నస్పూర్:** నస్పూర్‌లో సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన ఆర్‌అండ్‌బీ ఈఈ రాముతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీకృత భవన నిర్మాణం మార్చి నెలాఖరు వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలను అన్నింటినీ ఒకే చోట ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. భవనం ప్రాంగణంలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

**అదే తుది జాబితా కాదు..**

**మందమర్రిరూరల్:** రెండు పడక గదుల ఇళ్ల పథకంలో మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో ప్రదర్శించిన జాబితా తుది జాబితా కదని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాపై పునఃపరిశీలన చేసి జాబితాలో పేరు లేని అర్హత గలవారు సంబంధిత ధ్రువపత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తులపై జిల్లా స్థాయి అధికారులు విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో కేటాయిస్తారని పేర్కొన్నారు.

# కౌన్సిల్ సమావేశంలో ఏడు తీర్మానాలు


మాట్లాడుతున్న కమిషనర్ వెంకటనారాయణ

**రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీలో కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. చైర్‌పర్సన్ జంగం కళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మొత్తం ఏడు అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. తాగునీటి మోటార్ పంపుల మరమ్మతుకు రూ.లక్షా 20 వేలు, 16 స్వచ్ఛ ఆటోలకు ఇన్సూరెన్స్ చేసేందుకు రూ.3.07 లక్షలు సాధారణ నిధుల నుంచి ఖర్చు చేసేందుకు సభ్యులు ఆమోదం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం రూ.లక్ష సాధారణ నిధుల నుంచి ఖర్చు చేసేందుకు సభ్యులు ఆమోదం తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, మేనేజర్ నాగరాజు, ఏఈ అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

**లక్సెట్టిపేట:** మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నల్మాసు కాంతయ్య అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 2023–24 సంవత్సరానికిగాను నర్సరీ, వీకర్ సెక్షన్ వద్ద నర్సరీ, సత్యసాయినగర్ నర్సరీకి గ్రీన్‌షెడ్ ఏర్పాటు, పారిశుద్ధ్య వాహనాల మరమ్మతుతోపాటు తదితర అభివృద్ధి పనుల కోసం తీర్మానాలు చేశారు. కమిషనర్ వెంకటేశ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో పల్లెల అభివృద్ధి

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

**జన్నారం:** బీఆర్ఎస్ హయాంలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. మండలంలోని తిమ్మాపూర్, మొర్రిగూడ, పొనకల్ రోటిగూడ గ్రామాల్లో మంగళవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింతలపల్లి వాసి తరుణ్ కుటుంబాన్ని, తపాలపూర్‌లో ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి గాయపడ్డ శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అన్నివర్గాల ప్రజల కోసం సీఎం కేసీఆర్ వివిధ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. దళితులను ఆదుకునేందుకు దళితబంధు ద్వారా సాయం అందిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ఇంటింటికీ తాగునీరు, సీసీ రోడ్లు, శ్మశానవాటికలు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ పద్మ, రైతుబంధు సమితి అధ్యక్షుడు రాజరాంరెడ్డి, వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, సర్పంచులు జాడి గంగాధర్, జక్కు భూమేశ్, గోపాల్, ఏఎంసీ డైరెక్టర్లు భరత్‌కుమార్, కాంతమణి, జనార్దన్, మాజీ చైర్మన్ సతీశ్‌కుమార్, ఉప సర్పంచ్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు వరం 'కల్యాణలక్ష్మి'


చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి:** ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం వరమని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. ఏఎంసీ ఏరియాలోని క్యాంపు కార్యాలయంలో 105 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల కోసమే సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో ఈ పథకం అమలవుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, ఎంపీపీ శ్రీనివాస్, తహసీల్దార్ కుమారస్వామి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికులకు సన్మానం


రామకృష్ణాపూర్: సన్మానం పొందిన కార్మికులు

**రామకృష్ణాపూర్:** మందమర్రి ఏరియాలోని ఆర్కే1ఏ గనిలో పనిచేస్తూ మంగళవారం పదవీ విరమణ పొందిన పలువురు కార్మికులను గని అధికారులు, తోటి కార్మికులు సన్మానించారు. జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గని మేనేజర్ శ్రీధర్‌రావు, ఎస్ఓ జయంత్‌కుమార్, వెంటిలేషన్ ఆఫీసర్ వెంకటేశ్, పిట్ కార్యదర్శులు సురమల్ల వినయ్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాంపూర్:** ఆర్కే 5 గనిలో రిటైర్డ్ అయిన ఆవునూరి లింగయ్య, మందల మొగిలి, పోచంపల్లి భీమయ్య, గజ్జెల కమలాకర్, జిమ్మిడి లోకనాథ్, ముత్యం అశోక్, గొల్ల భూమయ్య తదితర ఉద్యోగులను ఏజెంట్ ఏవీ రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్‌ఖాదీర్ సన్మానించారు. ఆర్కే న్యూటెక్ గనిలో రిటైర్డ్ అయిన ఉద్యోగులను గని మేనేజర్ స్వామిరాజు శాలువతో సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గని రక్షణాధికారి రమేశ్, నాయకులు బుస్స రమేశ్, సంక్షేమ అధికారి పాల్‌స్పర్జన్, ఫిట్ ఇంజినీర్ రాజగోపాలాచారి, వెంటిలేషన్ అధికారి శంకరయ్య పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఓసీసీపీలో రిటైర్డ్ అయిన ఉద్యోగులను ఓసీపీ పీవో పురుషోత్తం రెడ్డి సత్కరించి వీడ్కోలు పలికారు.

**బెల్లంపల్లి:** శాంతిఖని గనిలో పనిచేస్తున్న కన్వేయర్ ఆపరేటర్ తొగరి వెంకటి ఉద్యోగ విరమణ పొందాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటి, అతని భార్యకు గని మేనేజర్ సంజయ్‌కుమార్‌సిన్హా, రక్షణ అధికారి రాజు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేనేజర్ ముస్తాఫా, ఈఈలు సైదులు, రామ్‌సాగర్, గని సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాస్, తిరుపతిగౌడ్, అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దళితులను మోసగిస్తున్న కేసీఆర్

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్

**మంచిర్యాలరూరల్(హాజీపూర్):** దళితబంధు పేరుతో దళితులను మరోసారి మోసం చేసేందుకు సీఎం కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ఆరోపించారు. ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా మంగళవారం హాజీపూర్ మండలం రాపల్లిలో బీజేపీ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ సీఎం హామీలో దళితులకు మూడెకరాల భూ పంపిణీ, దళితబంధులో అన్యాయం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలో దళితబంధుతో కేవలం 100 మందికే లబ్ధి జరగడం శోచనీయమన్నారు. హాజీపూర్ మండలంలో గూడెం లిఫ్ట్ పైపులు నిరంతరం పగిలిపోతున్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. నాయకులు పురుషోత్తం, కృష్ణమూర్తి, తిరుపతి, శ్రీనివాస్, రాజనర్సు, స్వామిరెడ్డి, వెంకటరమణారావు పాల్గొన్నారు.

**ఎన్నికల హామీలు నెరవేర్చాలి**

**నస్పూర్:** సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ డిమాండ్ చేశారు. ప్రజాగోస బీజేపీ భరోసాలో భాగంగా ఆయన సీసీసీ కార్నర్ వద్ద నిర్వహించిన ముగింపు కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలు నెరవేర్చకుండా కేసీఆర్ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ప్రకటించకుండా నిరుద్యోగులను అన్యాయం చేసిందన్నారు. నాయకులు రంగారావు,రజనీష్‌జైన్, పురుషోత్తం, రాజన్న ఉన్నారు.

**కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి**

**తాండూర్:** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తున్నాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మెన హరీశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని రేచినీ గ్రామంలో ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కు సంపాదన మీద ఉన్న ధ్యాస ప్రజలపై లేదన్నారు. మండల ప్రధాన కార్యదర్శి విష్ణు కళ్యాణ్, నాయకులు భాస్కర్‌గౌడ్, సోమయ్య, మధు, శ్రీధర్, సాయికిరణ్, గణేశ్, శ్రీనివాస్, ఆనంద్ పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు


విలియమ్స్ హో చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న దర్జీలు

**బెల్లంపల్లి:** బెల్లంపల్లిలో మేరు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ టైలర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, దర్జీలు కుట్టు మిషన్‌ను కనిపెట్టిన విలియమ్స్ హో చిత్రపటం వద్ద పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టైలర్స్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు రాజలింగు మాట్లాడారు. దర్జీలకు ప్రభుత్వం ఉచిత కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వం రజకులు, బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలను వర్తింపజేసిందని తెలిపారు. సంఘం తరఫున మేరు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రయత్నిస్తానన్నారు. మేరు కులస్తులు, టైలర్స్ యజమానులు, వర్కర్లు పాల్గొన్నారు.

కాసిపేట: సోమగూడంలో కుట్టుమిషన్ రూపకల్పన చేసిన విలియమ్స్ హో చిత్రపటానికి దర్జీలు పూలమాల వేసి నివాళులర్పించారు. టైలర్స్ యజమానులు ఆడెపు పరమేశ్వర్, రాజమొగిళి, వర్కర్స్ సూరం రాజిరెడ్డి, శ్రీనివాస్, శేఖర్, రవీందర్ పాల్గొన్నారు.

### సీపీఐ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

**రామకృష్ణాపూర్:** సీపీఐ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో ఈనెల 5న నిర్వహించనున్న 'గూడ అంజన్న యాదిలో ' ఊరు మనదిరా వాడ మనదిరా' మహాసభ పోస్టర్లను మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. మేధావులు, కవులు, కళాకారులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ, ప్రజా గాయకుడు గద్దర్, కళాకారులు మిట్టపెల్లి సురేందర్, వందేమాతరం శ్రీనివాస్ తదితరులు సభలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్, పౌల్, వెంకటస్వామి, వనం సత్యం, సాంబయ్య పాల్గొన్నారు.

**నస్పూర్:** 'అంజయ్య యాదిలో' ఊరు మనదిరా వాడ మనదిరా' మహాసభ వాల్ పోస్టర్‌ను సీపీఐ మండల కార్యదర్శి మల్లయ్య నాయకులతో కలిసి సీసీసీలో విడుదల చేశారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, కౌన్సిల్ సభ్యులు రాజేశ్వర్‌రావు, లక్ష్మణ్, రవీందర్, నాయకులు రామన్న పాల్గొన్నారు.

### కూరగాయల ధరలు

| కూరగాయలు | ధర(కిలో) |
|---|---|
| టమాట | రూ.20 |
| పచ్చిమిర్చి | 60 |
| చిక్కుడు కాయ | 60 |
| బీరకాయ | 90 |
| వంకాయ | 60 |
| కాకరకాయ | 60 |
| బెండకాయ | 60 |
| అలసంద | 40 |
| దొండకాయ | 70 |
| సోరకాయ | 20 |
| ఆకుగోబి | 60 |
| పూగోబి | 70 |
| క్యారెట్ | 50 |
| క్యాప్సికం | 90 |
| పాలకూర | 40 |
| తోటకూర | 40 |
| ములక్కాయ | 100 |

- మంచిర్యాల అగ్రికల్చర్

### ఆఫీస్ సబార్డినేట్లకు సన్మానం

**చెన్నూర్:** చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆఫీస్ సబార్డినేట్ ఖాజా ఖుతోబుద్దీన్, ఎంఎన్‌వో సాబీర్ మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ వారిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో వారు ధైర్యంగా రోగులకు సేవలందించారని కొనియాడారు. డాక్టర్ మానస చైతన్య, రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దండేపల్లి:** స్థానిక పశువైద్యశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మల్లయ్యను సిబ్బంది. గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘాల నాయకులు సన్మానించారు. పశువైద్యాధికారి ధన్‌రాజ్, ఉపసర్పంచ్ భూమన్న, గొర్రెలు, మేకలపెంపకందారులు సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.